నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) నుంచి పలువురి బహిష్కరణ

నవతెలంగాణ -ఆత్మకూర్

సీపీఐ(ఎం) పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న శ్రీహరి, గోపాలకృష్ణను సీపీఐ(ఎం) పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్,జిల్లా కార్యవర్గ సభ్యులు జీఎస్ గోపి ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి పార్టీ మీ విధానాలు మార్చుకోవాలని పార్టీ చెప్పిన వారి పద్ధతి మార్చురాలేదన్నారు. ఆత్మకూరు,అమరచింత మండలాలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నందుకు వీరిద్దరిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో వీరికి సీపీఐ(ఎం)తో ఎలాంటి సంబంధం లేదని వారు పేర్కొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేత

నవతెలంగాణ - బాలానగర్

తనకు విద్యాబుద్ధులు నేర్పిన బడులను మరువకుండా సేవలు అందించే వారికి సమాజం లో మంచి గుర్తింపు ఉంటుంది. అందు కోసం ఎంతో మంది విద్యార్థులు తాము చిన్న ప్పుడు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇం దులో భాగంగానే శుక్రవారం గణతంత్ర దినో త్సవ వేడు కలను పురస్కరించుకొని మండల పరిధిలోని బీటీ నగర్ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చు కున్న రాజా పూర్ మండల కేంద్రంలో నివాసం ఉం టున్న ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి లక్ష్మణ్ నాయక్ పాఠశాల అభివృద్ధి కోసమై తన తల్లి



దండ్రులు లచ్చి, లాల్య నాయక్, సతీమణి శాంతి తో కలిసి 20వేల రూపాయలు చెక్కు రూపంలో విరాళం అందజేశారు.అనంతరం లక్ష్మణ్ నాయక్ దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ గోవిందు నాయక్ ప్రత్యేకంగా అభినందించారు.

మీసేవ కేంద్రాల పరిశీలన



హన్వాడ : మండల కేంద్రంలో ఉన్న రెండు మీసేవ కేంద్రాలను చిన్నదర్పల్లి లో ఉన్న మీ సేవ కేంద్రాన్ని శనివారం మండల తహసీల్దార్ కిష్ట నాయక్ ,ఆర్ ఐ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మీ సేవ కేంద్రాలలో ఉన్న సదుపాయాలను ధరణి పోర్టల్ గురించి అడిగి తెలుసుకున్నారు. మీ సేవ కేంద్రాలకు వచ్చే ప్రజలను వారు దరఖాస్తులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధరణి ఆపరేటర్ అంజనేయులు మీసేవ కేంద్రాల యాజమాన్యాలు శంకర్ కార్తీక్ పాల్గొన్నారు.

జడ్చర్ల నియోజకవర్గాన్ని అవినీతి రహితంగా తయారు చేస్తా



జడ్చర్ల : జడ్చర్ల నియోజకవర్గాన్ని అవినీతి రహితంగా తయారు చేస్తానని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల పట్టణ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జడ్చర్ల నిర్వహించారు. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి,ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ,ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి , కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలో భూ దందాలు, భూ కబ్జాలు, నల్లమట్టి అవినీతి దందాలను ప్రోత్సహించారని అన్నారు.తొందర్లోనే బీఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి అక్రమాలన్నిటిని బయట పెట్టి అవినీతి కి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.జడ్చర్ల నియోజకవర్గాన్ని అవినీతి రహితంగా తయారు చేస్తానని అన్నారు.జడ్చర్ల నియోజకవర్గంలో ఏ కార్యకలాపాల్లో కూడా అవినీతి జరగకుండా శ్రద్ధ తీసుకొని ప్రజలకు నాణ్యమైన ప్రజా పరిపాలన అందించేందుకు కృషి చేస్తానన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని బండోను పెళ్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరం గ్రామంలో జరిగిన ఈజీఎస్ పనులు , పనులకు చెల్లించిన బిల్లుల చెల్లింపు తదితర విషయాలపై గ్రామసభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సంద మల్ల అంజయ్య , పంచాయతీ కార్యదర్శి తిరుపతమ్మ , ఉపాధి హామీ అధికారులు రాజ్ కుమార్,సత్యనారాయణ, హుస్సేన్, గ్రామస్తులు గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ , దేవయ్య తదితరులున్నారు.

పార్లమెంట్ అభ్యర్థిగా కొడిదల రామును ప్రకటించాలి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ ఉద్యమం తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న కొడిదల రాముకు ఎస్సీ పార్లమెంటు స్థానమైన నాగర్‌కర్నూలు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఖరారు చేయాలని చారగొండ మండలం అచ్చంపేట నియోజకవర్గం మండల అధ్యక్షులు గణేష్ గౌడ్ డిమాండ్ చేశారు కరోనా కష్టకాలంలో ఎంతో ధైర్యంతో పార్టీ కండువాను భుజాన వేసుకుని చెంచ ుగూడాలలో చెంచు పెంటలలో ప్రజలకు పౌష్టిక ఆహారాన్ని అందిం చడంతోపాటు జిల్లా కేంద్రంలో విస్తృతంగా సేవలు అందించడంతోపాటు జిల్లాలోని అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి ప్రాంతాలలో యువజన కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేసి సొంత నిధుల ద్వారా ఆయా ప్రాంతాలలో ప్రజలకు సేవలు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో విద్యార్థి యువజన వ్యతి రేక విధానాలను అవలంబిస్తున్న తరుణంలో పెద్ద ఎత్తున యువతను చైతన్యం చేసి అనేక ఉద్యమాలు నిర్వహించడంతో పోలీసుల లాఠీ లను చవిచూశారు. పోలీసులు కొడిదల రాములు లక్ష్యంగా చేసుకొని దాడులకు దిగడంతో తీవ్ర అస్వస్థతకు గురై కొంత కాలం పాటు విశ్రాంతి తీసుకోవడంతో పాటు సర్జరీ కూడా కావడంతో ఉద్యమాలకు కొంత సమయం కేటాయించి ఇంటికే పరిమి తమయ్యారు.20 మండ లాలలో గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి వారం దరినీ నిత్యం సమ న్వయం చేసుకుంటూ నిర్వహించిన పోరా టాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ఎంతో దోహదం చేశాయి.యువజన కాంగ్రెస్ రాష్ట్ర జాతీయ నేతలతో సన్నిహిత సంబంధాలు కలిగి నిర్వహించిన ఉద్యమాలలో ఎన్నో కేసులను ఎదుర్కొన్న కొడిదల రాముకు టికెట్ కేటాయిస్తే యువజన కాంగ్రెస్ ఆయన గెలుపును భుజాన వేసుకొని పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ యువకులకు పెద్ద ఎత్తున అవ కాశం కల్పించాలని కోరుకుం టున్నాం. యువజన కాంగ్రెస్లో జిల్లా ఉపాధ్యక్షు లుగా పార్లమెంటు ప్రధాన కార్య దర్శిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ యు వజన కాంగ్రెస్ ఇచ్చే ప్రతి పిలు పును విజయవంతం చేయా లన్నారు. కొడిదల రాముకు టికెట్ కేటాయించాలని కోరుతున్నాం కార్యక్రమంలో శివ అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

కౌంట్‌డౌన్

- సర్పంచులకు పదవీకాలం మిగిలింది ఆరు రోజులే
- పదవీ ముగుస్తున్నా బిల్లులురాని వైనం
- పంచాయితీలకు ముగుస్తున్న పదవీకాలం
- ప్రత్యేక పాలనవైపు సర్పంచుల మొగ్గు
- బిల్లులు వస్తాయో లేదో అంటూ ఆందోళనలో సర్పంచులు
- త్వరలోనే పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించాలి :సురేఖా బాలగౌడ్, తెలకపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పంచాయితీలకు ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే అవకాశాలు కనిపించడం లేదు. శాసన సభ ఎన్నికల తర్వాత కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్థానిక ఎన్నికలపై దృష్టి పెట్టడం లేదు. మేలో కొత్తగా పాలకమండలి ఏర్పాటు కావాల్సిన పార్లమెంటు ఎన్నికలపై దృష్టి సారించారు.ప్రాథమికంగా తెలంగాణలో ఎప్రిల్ 16 పార్లమెంటు ఎన్నికలు నిర్వహిస్తారని తెలుస్తోంది. పంచాయితీ ఎన్నికలపై ఎటు వంటి ప్రకటన రాలేదు. దీంతో అటు పర్పంచులు ఇటు ప్రజలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహబూ బ్‌నగర్ జిల్లాలో 17 మండలాల పరిధిలో 441,గద్వాల జిల్లా పరిధిలో 12 మండలాల పరిధిలో 255, నాగం కర్నూల్ జిల్లా పరిధిలో 22 మండలాల పరిధిలో 461 ,వనపర్తి జిల్లాలో 14 మండలాల పరిధిలో 255, నారా యణపేట జిల్లా పరిధిలో 13 మండలాల పరిధిలో 280 పంచాయి తీలున్నాయి.ఉమ్మడి జిల్లాలో మొత్తం 1690 పంచాయి తీలున్నాయి.

నిధులపై ఆందోళన

ఒక వైపు ప్రభుత్వం మారడం మరోవైపు మరి కొద్ది



రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు రావడంతో నిధులు వస్తాయో రావో అన్న సందేహం కల్గుతోంది.ముఖ్యంగా తెలకపల్లి లాంటి మేజర్ గ్రామపంచాయితీలకు నిధుల కొరత అంతగా ఉండదు. కాని అదే మండలం నడిగడ్డ వంటి గ్రామాల సర్పంచులు ప్రభుత్వం ఇచ్చే ఎస్ఎఫ్‌సి పైనాన్స్ నిధుల మీదనే ఆధార పడాల్సి వస్తోంది. అందుకే ప్రత్యేక గ్రాంట్ విడదల చేయకపోతే బిల్లులకు కష్టకాలం వస్తోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్మశాన వాటిక, డంపింగ్‌యార్డులు, రైతు వేదికలు నిర్మించినవారిలో కొంతమందికి బిల్లులు రాక అప్పుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. స్పెషల్ ఆఫీసర్‌లను పెట్టినా... ఇబ్బందులు తప్పవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామపంచాయితీలకు ఎన్నికలు జరిగి ఫీబ్రవరి నాటికి ఐదు ఏళ్లు పూర్తవుతాయి.పదవీ కాలం పూర్తైనా సర్పంచులను మరికొంత కాలం కొనసాగిస్తారా... లేక ప్రత్యేక అధికారులను నియమిస్తారో ప్రభుత్వం నుంచి స్పష్టత రావడం లేదు. అయితే ఎక్కువ మంది సర్పంచులు మాత్రం ప్రత్యేక అధికారులను నియమించి ఒకటి రెండు నెలల్లోనే ఎన్నికలు నిర్వహించాలని పలువురు సర్పంచులు కోరుతున్నారు. ఎన్నికలు నిర్వహిస్తే..ఎవరికి ఎటువంటి అభ్యంతరం లేదు. పార్లమెంటు ఎన్నికలకు ముందు స్థానిక ఎన్నికలపై దృష్టి పెట్టకపోవచ్చని పలువురు సందేహాలు వస్తున్నాయి.

ఎన్నికలను త్వరలో నిర్వహించాలి

ఐదు రోజుల్లో పంచాయితీలకు గడువు ముగుస్తోంది. అందుకే స్పెషల్ ఆఫిసర్లలను నియమించి రెండు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి.ఎక్కువ కాలం ప్రత్యేఅధికారు లుంటే పాలన కుంటుబడుతోంది. అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికలకు సన్నాహాలు చేయాలి.

సురేఖ బాలగౌడ్,
తెలకపల్లి మేజర్ గ్రామపంచాయితీ, నాగర్‌కర్నూల్

నెగ్గిన అవిశ్వాస తీర్మానం

- చైర్మన్ తో సహా 12 మంది కౌన్సిలర్లు డుమ్మా
- ఆత్మగౌరవం కోసమే అన్ని పార్టీల కౌన్సిలర్లు ఏకమయ్యారు : ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

నాలుగు సంవత్సరాల మున్సిపల్ కౌన్సిల్ పాలన తరువాత అధికార పార్టీ అధికార పార్టీ కౌన్సిలర్లతోపాటు కాంగ్రెస్ ,బిజెపి, ఎంఐఎం పార్టీల కౌన్సిలర్లు చైర్మన్ కోరముని నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. శనివారం జిల్లా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి ఎంఐఎం పార్టీలకు చెందిన 35 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా మద్దతు తెలిపారు.అవిశ్వాస తీర్మానం నెగ్గడానికి 33 మంది కౌన్సిలర్లు మద్దతు అవసరం ఉన్నప్పటికీ ఎమ్మెల్యే ఓటుతో పాటు 36 మంది మద్దతుగా చేతులెత్తారు.అనంతరం కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మహబూబ్నగర్ మున్సిపల్ కౌన్సిల్ ఒక వ్యక్తి స్వార్థం కోసం ఏకపక్ష పాలన జరిగిందని ఆరోపించారు. ఏనాడు ఈ పట్టణానికి సంబంధించిన సమస్యలపై చర్చ జరగలేదని ఏ బస్తీలలో కూడా అభివృద్ధి పనులు జరగలేదని తెలిపారు. రోడ్లకు రంగులు వేసి చెట్లు నాటితే అది అభివృద్ధి కాదని వారు అన్నారు.చైర్మన్ వైస్ చైర్మన్ కేవలం శ్రీనివాస్ గౌడ్ కు కీలుబొమ్మగా వ్యవహరించారని కౌన్సిలర్ల అభిప్రాయం సమస్యలు విని పరిష్కరించ లేదని వారు అన్నారు. ఇప్పుడే ఈ మున్సిపల్ పాలక మండలికి స్వేచ్ఛ వచ్చిందని మిగిలిన ఏడాది పాలనలో ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కౌన్సిలర్లు అందరూ కృషి చేయాలని తెలిపారు. అవిశ్వాస తీర్మానం నెగ్గకుండా టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి రావకుండా అడ్డుకునే కుట్ర చేశారని తెలిపారు. ఇకనుండి ఈ మున్సిపల్ కౌన్సిల్ సమస్యల పరిష్కారానికి వేదిక కావాలని పరిష్కారం చూపించేందుకు కృషి చేయాలని వారు తెలిపారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో నిధులు ఎక్కువ తీసుకువచ్చి అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పని చేద్దామని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్ వైస్ చైర్మన్ తో పాటు 12 మంది కౌన్సిలర్లు ఈ సమావేశానికి రాకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది.జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ ఉదయం 10 గంటలకి కౌన్సిల్ సమావేశానికి వచ్చారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సమావేశ సమయానికి హైదరాబాదు నుండి ప్రత్యేక బస్సులు కౌన్సిలర్ అందరూ వచ్చారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. పి. వెంకటేష్ ఎం ఎస్ ఆర్ ఉన్నారు.



బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి

- గోడపత్రిక విడుదల చేసిన బీసీసేన

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

రాజకీయ పార్టీల పల్లకి మోసే కూలీలుగానే ఉండిపోము, బీసీలకు అన్యాయం చేసే రాజకీయ పార్టీలకు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీసీలు తగిన గుణపాఠం చెబుదామని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు.శనివారం పాలమూరు యూనివర్సిటీలో గోడపత్రిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లాలో 65 శాతం పైగా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.పాలనలో భాగ స్వామ్యం లేకపోగా అగ్రవర్ణ రాజకీయ పార్టీలలో నామినేటెడ్ పదవులకు కూడా నోచుకోవడం లేదని సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధమని మండి పడ్డారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు మహబూబ్ నగర్ పార్లమెంటు సీటు బీసీలకే కేటాయించాలని, రేపు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వస్తున్న కేంద్ర మంత్రి అమిత్ షా మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థిగా బీసీ లకే అవకాశం కల్పించాలని, డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు బీసీ జపం చేసిన కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు కూడా బీసీలకే అవకాశం కల్పించాలని, బీసీలకు అవకాశం కల్పించిన పార్టీకే బీసీసేన మద్దతిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా అధ్యక్షులు బాలస్వామి, గాలన్న, విద్యార్థి బృందం చిక్కొండ ఆంజనేయులు యాదవ్,అజయ్ బాబు, గొడుగు నరసింహులు,మహేష్,భరత్ బాబు, అంజప్ప, శ్రీశైలం, నవీన్,తాయప్ప, సాయి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచి ఉత్తమ ఫలితాలు సాధిద్దాం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో చదువుతున్న విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచి ఉత్తమ ఫలితాలు సాధిం చేందుకు ప్రైవేటు జూనియర్ కళాశాల యజ మానులు సహకరించాలని డిఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో ప్రవేట్ జూనియర్ కళాశాల యజమానుల సంఘం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో గల ఇంటర్మీడియట్ విద్యాధి . కారి కార్యాలయంలో నూతన డిఐఈఓ గా విధులు స్వీకరించిన సందర్భంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ విద్యా రంగంలో మహబూబ్‌నగర్ జిల్లాను ఉన్నత స్థానంలోకి తీసుకురావాలని విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి మోటివేషన్ క్లాసెస్ మరియు కెరియర్ గైడెన్స్ క్లాసెస్ నిర్వ హించి వారి ఉజ్వల భవిష్యత్తుకు యాజమాన్యాలు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు విజేత వెంకట్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి కోశాధికారి జగన్ ఉపాధ్యక్షులు సురేష్ మరియు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సన్మానించిన ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో గల ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నూత న డిఐఈఓ గా విధులు స్వీకరించిన సందర్భంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య బృందం ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ విద్యా రంగంలో మహబూబ్‌నగర్ జిల్లాను ఉన్నత స్థానంలోకి తీసుకురావాలని విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి మోటివేషన్ క్లాసెస్ మరియు కెరియర్ గైడెన్స్ క్లాసెస్ నిర్వ హించి వారి ఉజ్వల భవిష్యత్తుకు యాజమాన్యాలు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజ మాన్య సంఘం రాష్ట్ర బాధ్యులు జహీర్ అక్తర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా అధ్యక్షులు విజేత వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి కోశాధికారి జగన్ ఉపాధ్యక్షులు సురేష్, ఉమ్మడి జిల్లా బాధ్యులు సతీష్ రెడ్డి వివిధ కళాశాల యాజ మాన్యాలు ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ యాజ మాన్య సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్ జహీర్ అక్తర్ ఉమ్మడి జిల్లా బాధ్యులు సతీష్ రెడ్డి, వివిధ కళాశాల యాజమాన్యాలు సూపరింటెండెంట్ సందీప్ రెడ్డి మరియు కార్యాల య సిబ్బంది సాదిక్ , అలిగారు, బాల్ రాజు తది తరులు పాల్గొన్నారు.

చెక్ ముఖీ పరీక్షల్లో రాజపూర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ- రాజాపూర్

మండల స్థాయి చెక్ ముఖీ పరీక్షలను శనివారం రాజపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు ఆనంద్ కుమార్ నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల రాజపూర్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యం, తిర్మలపూర్ పాం శాల ,శ్రీ ప్రతిభ విద్యానికేతన్ విద్యా ర్థులు పాల్గొన్నారు.మండల స్థాయి మొద టిగా స్థానంలో ఆంగ్ల మీడియం నుంచి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం రెండో స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల రాజపూర్ నిలిచారు.అదే విధంగా తెలుగు మీడియం నుంచి మొదటి స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజపూర్ రెండో స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిర్మలపూర్ నిలిచారు.ఈ పరీక్షలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.వీరికి ఫిబ్రవరి 3వ తేదీన మహ బూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరు గుతుందన్నారు. ఇందులో ప్రతి విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఉమ్మడి మండలలా జే వి వి ఇంచార్జ్ శ్యాం సుందర్ వారికి బహుమతు లందజేశారు. కార్యక్ర మంలో పలు పాఠశాల ఉపా ధ్యాయులు శ్రీనివాసులు, మురళీకృష్ణ, కేజీబీవీ అరుణ ,శ్రీధర్,వెంకటేష్,సతీష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

మట్టి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామ సమీపంలోని ఊర చెరువు దగ్గర బ్రిడ్జి నిర్మాణ పనులు చెప్పడానికి కాంట్రాక్టర్ ప్రక్కన మట్టి రోడ్డు తాత్కాలికంగా వేశారు. దీంతో ఆ మట్టి రోడ్డు మీద గుంతలు ఏర్పడడంతో వాహ నాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బం దులు ఏర్పడడంతో కాంట్రాక్టర్ మట్టి కొట్టి రోడ్డును చదును చేశారు. ఈ మట్టి రోడ్డు మీదుగా గోపాల్దిన్నెకు, వీపనగండ్లకు ఆర్టీసీ బస్సు పునరుద్దించాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు.



డ్రమ్ములకు ఐదువేలు అందజేత

నవతెలంగాణ మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో డ్రమ్ముల ఏర్పాటుకు గ్రామ ఉప సర్పంచ్ మనివర్ధన్ ఐదు వేల రూపాయలను అందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉద్దేశించి స్థానిక ప్రజా ప్రతినిధుల అధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బందికి అందించారు. పాఠ శాలలో మెరుగైన వసతుల ఏర్పాటు కోసం తమ వంతు కృషి చేసిన ఉప సర్పంచ్ మనివర్ధన్ ని గ్రామస్థులు కొనియాడారు.కార్యక్రమంలో సర్పంచ్ శివ శంకర్, ఎంపిటిసి లక్ష్మి నారాయణ, యువ నాయ కులు శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



ఆయిల్ గానుగ మిషన్ ప్రారంభం

- ఎమ్మెల్యే జిఎంఆర్, అడిషనల్ కలెక్టర్ సంజిత్ గంగ్వార్



నవతెలంగాణ- మదనాపురం

పౌష్టి కత్వానికి గానుగ నూనెలు తోడ్పడుతాయని దేవరకద్ర నియెాజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో శనివారం గురు రాఘవేంద్ర ఆయిల్ గానుగ మిషన్ ని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంజిత్ గంగ్వార్, మహిళా సమాఖ్య అధికారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.మహిళా సమాఖ్య ఐకెపి సహకారంతో 18లక్షల రూపాయల విలువైన మిషన్ బ్యాంక్ ద్వారా సబ్సిడికి అందించడం పట్ల ఐకెపి అధికారులను అభినందించారు.అనంతరం అధికారులు మాట్లాడారు .పిఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా మహిళా సమాఖ్య చొరవతో ఆయిల్ మిల్ యజమానికి గానుగ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఎంపిపి జన్ను పద్మావతమ్మ,ఏపిడి రేణుక, ఏపిఎం కృష్ణవేణి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ,జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాజా మైనద్దిన్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు చెట్ల సాయిలు,మాజీ సర్పంచ్ వేమన్న,నాయకులు సత్యశీల రెడ్డి,గోపిస్వామి, హనుమాన్ రావ్,ఆవుల రాఘవేంద్ర, మహదేవన్ గౌడ్ ,నాగరాజు యాదవ్,తూము విజయ్, చింతకుంట శేఖర్, తిరుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శనివారం పోలీస్ స్టేషన్ సమీపంలో వాహనదారులకు పోలీస్ స్టేషన్ సిబ్బంది అవగాహన నిర్వహించారు .ఈ సందర్భంగా వాహనదారులు హెల్మెట్ ధరించాలని ,ప్రతి ఒక్కరు తమ వాహనాల కాగితాలను వెంబడ ఉంచుకోవాలని, అలాగే మైనర్లకు బైకులు ఇవ్వకూ డదని, ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తతో వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బీచుపల్లి ,హెడ్ కానిస్టేబుల్ వెంకటన్న గౌడ్, కానిస్టేబుల్ బాలరాజు, సహదేవుడు, పాల్గొన్నారు.

శాంతమ్మకు ఉత్తమ పురస్కారం



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శాంతమ్మకు ఉత్తమ పురస్కారం లభించింది. ఏండ్ల తరబడి విధుల సేవలో ఉన్నా ఆమెకు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,ఎస్పీ రక్షిత కే మూర్తి,అధికారులతో కలిసి ప్రశంస పత్రాన్ని అందించారు.మండల తహశీల్దార్ అబ్రహం లింకన్, తోటి కార్యాలయ సిబ్బంది, ఆత్మీయులు శాంతమ్మను అభినందిస్తూ కొనియాడారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కమలేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కథలప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, తుంకుంట సింగిల్ విండో చైర్మన్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు

ఉత్తమ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్ర సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి కి ఉత్తమ సర్పంచ్ అవార్డు రావడం పట్ల మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు జంగిల్ యాదగిరి ఆధ్వర్యంలో శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామ కార్యదర్శి గిరి లకు శాలువాలు కప్పి ముందు ముందు గ్రామపంచాయతీకి మరిన్ని అవార్డులు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ఆంజనేయ స్వామి దేవాలయానికి విరాళం..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పోతే పల్లి గ్రామంలో పునః ప్రతిష్టిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి కల్వకుర్తి పట్టణంలోని మహిత హాస్పటల్ నిర్వాహకురాలు డాక్టర్ యశోద భాయ్ రూ. 11 వేలు , సైదులు కిరణం నిర్వాహకులు రూ .10 వేలు విరాళం శనివారం గ్రామ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అందరి సహకారంతో గ్రామాభివృద్ధి కృషి చేశా

నవ తెలంగాణ - వీపనగండ్ల

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే గ్రామాలలో ప్రజల మధ్య ఐక్యత, క్రమశిక్షణ అభివృద్ధి చెయ్యాలని తపన ఉంటేనే కొంత మేరకు సాధ్యం అవుతుందని చెప్పవచ్చు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తుల అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సంగి నేనిపల్లి గ్రామ సర్పంచ్ ఆర్ , మౌలాలి నవతెలంగాణ తో మాట్లాడారు.. గ్రామ అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామ అభివృద్ధికి చేస్తూ భవిష్యత్తులో ఇంకా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా లక్ష్యంగా చేస్తానని ఆయన పేర్కొన్నారు గ్రామంలో త్రాగునీరు, మురుగునీరు, డ్రైనేజీ, అండర్ డ్రైనేజీ, ఓపెన్ డ్రైనేజీ, విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంటే వాటన్నిటిని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా నిధులతో పరిష్కరించడం జరిగిందన్నారు. తక్షణమే ప్రజలకు అవసరమయ్యే పనులను చేపడుతూ వెళ్లడం జరుగు తుందన్నారు. గ్రామంలో మనుషులు చనిపోతే పూడ్చడానికి స్థలం లేక ఇబ్బంది పడుతుంటే , స్మశాన వాటికకు స్థలం లేకపోవడం తో , తాను సొంతంగా 1 ,70 లక్షలు పెట్టి స్థలం కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది అన్నారు. స్థలంలో మహాత్మా గాంధీజీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి 1, 35000 లక్షల నిధులతో గదుల నిర్మాణం, మూత్రశాలలు, మరుగుదొడ్లు,





నిర్మించడం జరిగిందన్నారు.1,90,000 తో సెగ్రికేషన్ షెడ్డు నిర్మించడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 లక్షల వ్యయంతో మూడు అదనపు గదులు నిర్మించడం జరిగిందన్నారు. ప్రధాన మెయిన్ రోడ్డు వెంబడి డ్రైనేజీ సమస్య తీర్చడానికి 15 లక్షలు ఖర్చుపెట్టి సైడు ఓపెన్ కాలువ చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో కొన్ని కాలనీలలో 20 లక్షల వ్యయంతో అండర్ డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగిందన్నారు. తాగునీటి ,సమస్య ఉంటే నాలుగు లక్షలతో పైపులైన్లు వెయ్యడం జరిగిందన్నారు. అంగన్వాడి చిన్నారుల కోసం రెండు అదనపు గదులు నిర్మించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడం, సమావేశాలు నిర్వహించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే సమస్య ఉంటే, మహాత్మా గాంధీజీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ నిర్మించి గత నెలలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యటకు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామ సమీపంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దగ్గర ఒక ఎకరా పొలంలో గ్రామ పంచాయతీ నిధుల నుంచి 2, 50 లక్షల ఖర్చు పెట్టి హ ల్లాదకరమైన పార్కు ను, ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గ్రామంలో విద్యుత్ స్తంభాలు,



లూజు లైన్లు, వోల్టేజ్ ఉండడంతో విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, 210 స్తంభాలు మంజూరు చేయించి పురాతనంగా ఉన్న స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలు పాతి, అదేవిధంగా కొత్త కాలనీలో కూడా స్తంభాలు పాతడం జరిగిందన్నారు. గ్రామంలో 330 స్తంభాలకు విద్యుత్ ఎల్ఈడీ లైట్లు వేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ వర్కర్లతో ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులు చేపడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో వితంతువులు ,వృద్ధాప్య, ఒంటరి మహిళలకు పెన్షన్లు రావడం జరుగుతుందన్నారు. ఇంకా 57 సంవత్సరాలు వయసు ఉండి పింఛన్ రానివారు ఉంటే వారిని గుర్తించి పెన్షన్ మంజూరు కోసం అర్హులైన వారిని దరఖాస్తు చేయించడం జరిగిందన్నారు. గ్రామంలో 70 శాతం మరుగుదొడ్లు ప్రతి ఒక్కరు నిర్మించుకునే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు ఇంకా 30శాతం నిర్మించుకోలేదని వారికి కూడా నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు ఇండ్లు. లేక ఒకే గదిలో సుమారు 150 కుటుంబాలు జీవించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు చేయించడం జరిగింది కానీ మంజూరు కాలేదన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డుల కోసం దరఖాస్తు కూడా చేయించడం జరిగిందన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని జరిగిందని ఆ పథకంలో గ్రామంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేయించడం జరిగిందన్నారు. మండల ఎంపీడీవో కార్యాలయంలో కొన్ని నెలల కిందట గ్రామ సర్పంచ్ ఆర్ మౌలాలి, గ్రామ ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ ను ఘనంగా శాలువాలతో సత్కరించి అవార్డు ఇచ్చారు.

సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి కృషి



సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి కృషిచేశాను. గ్రామ ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉంది.

మౌలాలి సంగి నేనిపల్లి గామ సర్పంచ్

విద్యార్థులకు చట్టాల పైన అవగాహన

నవ తెలంగాణ- అలంపూర్

విద్యార్థులు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత అన్నారు. శనివారం అలంపూర్ మండల పరిధి లోని లింగనవాయి గ్రామంలో చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జడ్జి కమలాపం కవిత మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలు పెట్టుకొని చదవాలని, చదువు ద్వారా ఉన్నత స్థానాన్ని పొందవచ్చునని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుకునే విధంగా విద్యాహక్కు చట్టం కల్పించబడిందని, బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం చిన్నారులు పనులు చేయరాదని, బాల్య వివాహాలు చేయ ఎరాదని, బాలికల సంరక్షణ కోసం ఫోక్సో యాక్ట్, మహిళలకు రక్షణగా గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం వంటి చట్టాలు ఉన్నాయని



తెలిపారు. ఏదైన 100 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. లైసెన్సు లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రైతులు పురుగుమందులు, విత్తనాలు కొనే సమయంలో వ్యాపారుల నుండి రసీదులు తీసుకోవాలని, వ్యక్తుల మధ్య ఏమైన తగాదాలు వచ్చినప్పుడు వాటిని లోక్అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చునని అన్నారు. చట్టాలు ప్రతి ఒక్కరికి సమానంగా వర్తిస్తాయన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే శిక్షార్హులవుతారని అన్నారు. అనంతరం సాయంత్రం అలంపూర్ చౌరస్తాలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరంగయ్య, న్యాయవాదులు నారాయణరెడ్డి, సురేష్ కుమార్, శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, ఆంజనేయులు, గజేంద్ర గౌడ్, మధు, మధుసూదన్, వెంకటేష్, అప్రోజ్, కిషన్ రావు, లోకోదాలత్ ఇన్చార్జి సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వమ్ము చేయదు

- 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తాం
- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ -ఇటిక్యాల

రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్ట పెట్టారు కనుక ప్రజలు మా పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ, ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంచార్జి మంత్రి దామోదర్ రాజ నరసింహ అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా, ఎర్రవల్లి మండల కేంద్రంలో అభివృద్ధి పనులను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అందులో భాగంగా ఎర్రవల్లి మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామ పంచాయతీ భవనాలు, నూతన అదనపు తరగతి గదులు, పల్లె దావఖానలు, కస్తూర్బా పాఠశాలలు సామూహికంగా శిలాఫలకాలను ప్రారంభించారు. అంతకుముందు ఎర్రవల్లి చౌరస్తాలో స్థానిక సర్పంచ్ జోగుల రవి ఆధ్వర్యంలో గజమాలతో మంత్రిని సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 14 నియోజవర్గలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి ఏప్రిల్ 16వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మాటని ఇచ్చి నిలబెట్టుకునే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అన్నారు. పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిమాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. తొమ్మిదిన్నర



సంవత్సరాల నియంతృత్వ, కుటుంబ, పాలన వల్ల ప్రజలు విసిగి చెందారని, కనీసం తొమ్మిదిన్నర సంవత్సరాలలో రేషన్ కార్డు కూడా ఇవ్వలేని గత ప్రభుత్వమన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పంటలకు నీటి కొరత ఉందని జూరాల ప్రాజెక్టు నుండి కుడి కాలువకు నీటిని విడిపించి రైతులను ఆదుకోలాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం తమదని అధికారులతో సమీక్షించి సాగునీరు అందించే విధంగా ప్రణాళిక చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ప్రజలు అపోహలు చందవద్దని ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాకముందే ఇచ్చిన ఆర్ గ్యారంటీలలో రెండిటిని నెరవేర్చమని, అతి త్వరలో మరో రెండు గ్యారెంటీలను నెరవేర్చుతమన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ ఇన్చార్జి సంపత్ కుమార్, గద్వాల నియోజకవర్గం ఇంచార్జ్ సరిత, ఆయా మండలం ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

మైనార్టీ హక్కులను కాల రాసిన మోడీ

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ - ఆత్మకూర్

మైనార్టీ హక్కులను మోడీ కాల రాస్తున్నాడని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి. అన్నారు. ఆత్మకూరు పట్టణంలో శనివారం వర్తక సంఘ భవనంలో సిపిఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. దేశంలో ఇటీవల నిన్న 75వ గణతంత్ర దినోత్సవం జరుపుకున్నాం కానీ పూర్తిగా అధికారాలు, ప్రజలకు నెరవేరలేదన్నారు. రాముని పేరుతో ఓట్లు దండుకునేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశ ప్రజల అభివృద్ధి గాలికి వదిలేసారని, ప్రపంచంలో ఎక్కడైనా మతాలు కనిపిస్తాయి కానీ కులాలు కనిపించడం లేదని కానీ నరేంద్ర మోడీ కులాలతో దేశాన్ని విభజించి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. హక్కులు అనేవి అడుక్కుంటే రావని అవి పోరాటం ద్వారా సాధించవచ్చని అన్నారు. కేంద్రం 10ఏళ్ల పరిపాలనలో కార్మిక ,వ్యవసాయ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చారని, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ హక్కులను మోడీ ప్రభుత్వం కాల రాసిందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కోసం బిజెపిని ఓడించాలన్నారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ గురించి విలేకరులు అడు గగా తెలంగాణలో ఒక పార్లమెంట్ సీటు ఇవ్వమని ఇండియా కూటమి చర్చలు జరపడం జరుగుతుందని ,అయితే ముఖ్యంగా ఖమ్మం ,నల్లగొండ, భువనగిరి, ములుగు ,పెద్దపల్లి, వీటిలో ఏదైనా ఒక సీటు ఇవ్వమని కోరనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అఈ కార్యక్రమానికి సీపీఐ మండల పార్టీ నాయకులు రాబర్ట్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల పార్టీ నాయకులు రాబర్ట్ రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి ,జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్రహం, రాష్ట్ర నాయకులు సురేష్, మోషే, సీనియర్ నాయకులు నరసింహ శెట్టి, టాంక్ ఆంజనేయులు, పాల్గొన్నారు.



అధ్వాన మరికల్- ఆత్మకూరు రహదారి



నవ తెలంగాణ- మరికల్

మరికల్ నుంచి ఆత్మకూరు వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. రోడ్డుపై గుంతలు కంకర తేలి ఉండడంవల్ల ప్రయాణికులకు ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే జంకుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి వెంటనే ఈ రోడ్డును మరమ్మత్తు చేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులను గత సంవత్సరం నుంచి సంప్రదించగా వారం లోపల పనులు మొదలు చేస్తామని అంటున్నారే తప్ప రోడ్డు మరమ్మత్తులు మాత్రం చేయడం లేదు. రోడ్డుపై గుంతలు కంకర తేలి ఉండడం వల్ల ద్విచక్ర వాహన దారులు ఎన్నోసార్లు కింద పడి గాయాల పాలయ్యారు. అందుకుగాను ప్రభుత్వం స్పందించి స్థానిక మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్పందించి ఈ రోడ్డును బాగు చేయాలని వివిధ గ్రామ ప్రజలు కోరుతున్నారు. మరమ్మతులు చేయని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వివిధ గ్రామ ప్రజలు హెచ్చరించారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు సర్వం సిద్ధం

నవతెలంగాణ - ఇటిక్యాల

సాతర్ల గ్రామంలోని సాతర్ల గ్రామ ప్రజలు మరియు బిఎస్పి నాయకులు లిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిలి విగ్రహావిష్కరణ ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ విగ్రహా ఆవిష్కరణ కర్త డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రేపు అనగా ఆదివారం రాబోతున్నారు.కావున రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ వాదులు, బీఎస్పీ కార్యకర్తలు,గద్వాల జిల్లాలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున విగ్రహ ఆవిష్కరణకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలం అధ్యక్షులు యువరాజు, గ్రామ అధ్యక్షులు విజయ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మనోజ్, యోహాన్ ,యోబు, కృష్ణ , బోజ్జన్న, స్వామిదాసు ,జక్కయ్య, ఇశ్రాయేలు, జమ్మన్న ,అబ్రహం ,యాకోబు, మోషె తదితరులు పాల్గొన్నారు.



అనురాధకు ఉత్తమ సేవా అవార్డు

మరికల్ : మరికల్ మం డలం తీలేరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ విద్యార్థులకు ఉత్తమ సేవలు అంది ంచి నందుకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదగా ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఉత్తమ సేవా ప్రశంస పత్రం పొందినందుకు గర్వప డుతున్నానని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

మాదక ద్రవ్యాల వాడకంతో మానవాళికి ముప్పు : ఎస్ఐ

- యువత చెడు ఆవాసాలకు వెళ్లవద్దు



నవతెలంగాణ-తెలకపల్లి

మాదకద్రవ్యాలతో మానవాళికి ముఖ్యంగా యువతకు ఎంతో నష్టం వాటి ల్లుతుందని వాటికి దూరంగా ఉండాలని ఎస్ఐ రామేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీఎల్ఆర్ విద్యాసంస్థలో కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు ఆవాసాలకు, వ్యసనాలకు లోను కాకూడదని ముఖ్యంగా ప్రభుత్వం నిషేధించిన మత్తు పానీయాలు, గంజాయి లాంటి మాదక ద్రవ్యాల బారిన పడకూడదన్నారు. ఇటీవల హైదరాబాదులో చాక్లెట్ల రూపంలో వచ్చిన మాదక ద్రవ్యాలపై విద్యార్థుల ఆరోగ్యాలకు జరిగిన హానినీ తెలిపారు. మండలంలో చుట్టుపక్కల ఏ గ్రామంలో అయినా ఇలాంటి మాదకద్రవ్యాల క్రయ, విక్రయ, వినియోగాలపై సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సీఎల్ఆర్ విద్యా సంస్థ ప్రిన్సిపల్స్ ఎం.ప్రకాష్ రెడ్డి, ఎస్.సందీప్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడికి దక్కిన గౌరవం



నవతెలంగాణ-తిమ్మాజిపేట

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాముకు తగిన గౌరవం దక్కిందని ఆయన శిష్యుడు విష్ణు అన్నారు. శనివారం వారు హైదరాబాదులో ప్రొఫెసర్ కోదండరామును కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. గత ప్రభుత్వం ఉద్యమకారులకు ద్రోహం చేసిందని అసలైన ఉద్యమకారులను అణగదొక్కి అందలమెక్కించిందన్నారు. తెలంగాణ సాధనలో పదేండ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రొఫెసర్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం శుభ పరిణామమన్నారు.

హనుమాన్ సినిమాలో చిరంజీవి వికాస్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని యాపట్ల గ్రామానికి చెందిన రాణి, కృష్ణయ్యగౌడ్ కుమారుడు వికాస్ హనుమాన్ సినిమాలో బాల హనుమంతునిగా నటించి ప్రేక్షకుల అభిమానాన్ని కోరుకున్నాడని యాపట్ల గ్రామస్తుడైన ఎండి.జాంగిర్ ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ సినిమాలో బాల హనుమంతునిగా నడిచిన వికాస్ హైదరాబాద్‌లో 9వ తరగతి చదువుతున్నాడని చిన్నప్పటి నుంచి చదువుతో పాటు నటన పట్ల ఆసక్తిని పెంచుకొని నటనపై నైపుణ్యాన్ని సాధించాడని, గతంలో వికాస్ స్వయంభూ, సారు తాగు జగదీష్ విరూపాక్ష సినిమాలలో నటించాడన్నారు. ఇతని నటనను చూసి హనుమాన్ చిత్ర దర్శకుడు ప్రశాంత్‌వర్మ బాల హనుమాన్ పాత్రను ఇచ్చినందుకు దర్శకుడుకి తల్లిదండ్రులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. వికాస్ ఇంకా మరెన్నో చిత్రాలు నటించి పేరు ప్రఖ్యాతలు పొంది మండలానికి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. గ్రామస్తులు బాల హనుమాన్ వికాస్‌ను అభినందించారు.

బీసీ గురుకులలో న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ-కోడేరు

మండలంలో ఎంజేపీటీబీసీ గురుకుల పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ వారు ఈ విజ్ఞాన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆడపిల్లలకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. పిల్లలు చిన్న వయసులోనే క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ జి.సబిత సూచించారు. అనంతరం వారు పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అలాగే మౌలిక వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మౌలిక వసతుల కల్పనపై సరైన వసతులు కల్పించే విధంగా ప్రిన్సిపాల్‌ను వారు ఆదేశించారు.

నేటి నుండి ఓపెన్ డిగ్రీ తరగతులు

నవతెలంగాణ-కందనూలు

అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు మొదటి సెమిష్టర్‌కు సంబంధించి కౌన్సిలింగ్ తరగతులు జనవరి నేటి నుండి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ చౌరస్తా సమీపాన గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమవుతాయని నాగర్‌కర్నూల్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్త వర్కాల శ్రీనివాసులు తెలిపారు. కావున విద్యార్థులు ప్రతి ఆదివారం, రెండవ శనివారాలలో కళాశాలలో నిర్వహించబడే తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విదంగా 2023-24 విద్యాసంవత్సరంకి కొత్తగా డిగ్రి అడ్మిషన్ తీసుకోవాలనుకునే వారు చివరి అవకాశంగా జనవరి 31వరకు అవకాశం ఉందని, మరిన్ని వివరాలకు 7382929779 నెంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

జానపద కళాకారుల మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న కళాకారులందరిని కలిసి మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పి.కృష్ణయ్యగౌడ్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మండల అధ్యక్షులుగా నరిగి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా పి.తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా డి.లక్ష్మయ్య, కార్యదర్శిగా వట్టిపు శివాని, కోశాధికారిగా ఎం.అల్లోజీ, ప్రచార కార్యదర్శిగా గంగాధర్ గౌడ్, కమిటీ సభ్యులుగా బాబూజీ, జలంధర్ ఆచారి, మమతను ఎకున్నారు. అనంతరం నూతన మండల అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో మరుగున పడిన కళాకారులను గుర్తించి వారి కళను ప్రజల ముందుంచుతామని, పూర్వకాలంలో ఉన్న నాటకాలు, యక్షగానాల వంటి కళారూపాలను వెతికితీసి కళను కాపాడుతామన్నారు. కమిటీలో ఉన్న కళాకారులందరూ ఐక్యమత్యంతో ఉంటూ వారి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే కమిటీ వెంబడే స్పందిస్తుందన్నారు. మండల కమిటీ వేయడంలో కీలక భూమి పోషించిన కే.శ్రావణ్ కుమార్‌కు మండల కమిటీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్.శ్రీశైలం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలో అరుణ్‌కు బహుమతి



కందనూలు : కరీంనగర్ ఉదయ సాహితీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్రస్థాయి కవితల పోటీలో జిల్లా కేంద్రానికి చెందిన ఫిజిక్స్ ఫ్యాకల్టీ, కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ తృతీయ బహుమతి పొందినట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రం రాజిరెడ్డి, మేజర్ రేళ్ళ సంజీవ్‌లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ మాట్లాడుతూ 'నిశ్శబ్దంగా మండటం నేర్చుకో' అనే శీర్షికతో రాసిన కవిత చంద్రయాన్-3 స్ఫూర్తితో రాసానని, ఎన్ని అపజయాలు ఎదురైనా ఓ ఉన్నత ఆశయం, సంకల్పం కోసం నిరాశ చెందకుం డా విక్రమ్ ల్యాండర్‌లా పడ్డచోటే ప్రభంజనం సృష్టించి చరిత్రగా, భవిష్యత్ తరా లకు స్ఫూర్తి శిఖరంగా ఎదగాలన్నారు. ఫిజిక్స్ అరుణ్‌ను శ్రీనివాసులు, ఎల్లన్న, రవికిరణ్ రెడ్డి, స్వామి, మధు, మహేష్, రామకృష్ణ అభినందించారు.

మల్లు రవికి ఘన సన్మానం..



వెల్దండ : ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమితులైన మల్లు రవికి వెల్దండ మండల కాంగ్రెస్ నాయకులు, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు శంకర్ నాయక్, తదితర మండల నాయకులు శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. మండలానికి మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని కోరారు.

మాదక ద్రవ్యాల కట్టడికి పటిష్టమైన చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో మాదక ద్రవ్యాల కట్టడికి పకడ్బందీగ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అన్ని విద్యా సంస్థల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లలో కమిటీలు ఏర్పాటు చేసి నివేదిక ఇవ్వటమే కాకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు డ్రగ్స్ విషయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిఘా పెంచాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. తెలంగాణ సాంస్కృతిక కళాబృందం, పోలీస్ కళా బృందాలతో కలిసి అవగాహన కల్పించాలన్నారు. ఆస్పత్రుల్లో వచ్చే కేసుల్లో మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చిన కేసులను రికార్డు చేయాలని, అదే విధంగా జిల్లాలోని అన్ని మెడికల్ షాపుల్లో మత్తు పదార్థాల విక్రయంపై పర్యవేక్షణ ఉండాలని నిషేధిత మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య అధికారిని ఆదేశించారు. మాదక ద్రవ్యాల విషయంలో అటవీ ప్రాంతాల్లో నిఘా పెట్టాలని, వ్యవసాయ పొలాల్లో గంజాయి సాగు ఏమైనా జరుగుతుందా అనేదానిపై వ్యవసాయ విస్తర్ణాధికారులు నివేదికలు ఇవ్వాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మాదక ద్రవ్యాల కట్టడి కోసం ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ ఎల్.బి.కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ సీతారామరావు, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, డీఈవో గోవిందరాజులు, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వైద్య శాఖ నుండి ఇమ్యూనైజేషన్ అధికారి రవినాయక్, డీఎస్పీలు బి.మోహన్ కుమార్, అచ్చంపేట కృష్ణ కిషోర్, కల్వకుర్తి నుండి పార్థసారథి, నాగర్‌కర్నూల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నర్సింహులు, ఎక్సైజ్ శాఖ నుండి బి.సుధాకర్, డీపీఓ కృష్ణ, పాల్గొన్నారు.



'వన్యప్రాణుల మనుగడకు ఈఎస్‌జడ్‌తోనే భద్రత'



వన్యప్రాణుల మనుగడకు జిల్లా ఎకో-సెన్సిటివ్ కమిటీతోనే భద్రత అని కలెక్టర్, కమిటీ చైర్మన్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన ఎకో-సెన్సిటివ్ జోన్ నిపుణుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్రాబాద్ పులుల అభయారణ్యం చుట్టూ 10కిలో మీటర్ల పరిధిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న జిల్లా ఎకో-సెన్సిటివ్ కమిటీ (ఈఎస్‌జడ్) కమిటీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. కమిటీలోని లైన్ డిపార్ట్మెంట్‌లు అయిన అటవీ శాఖ, రెవెన్యూ, వ్యవసాయ, రోడ్లు భవనాలు, నీటి పారుదల, భూ ఖనిజాలు, పంచాయతీ రాజ్ విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు కమిటీ సభ్యులుగా ఉంటారన్నారు. లైన్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి జాతీయ పులుల అభయారణ్యం సున్నిత ప్రాంతాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంత పరిధిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న కమిటీ నుంచి ముందస్తు అనుమతి పొందాలని స్పష్టం చేశారు. పులుల అభయారణ్యం చుట్టూ విస్తరించి ఉన్న రిజర్వ్ ఫారెస్ట్, మిగిలిన అటవీ ప్రాంతం నుండి 10కిలో మీటర్ల పరిధి వరకు 1986 పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం ఎకో-సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించారన్నారు. అమ్రాబాద్, పదరలోని అన్ని గ్రామాలు, అచ్చంపేట, బల్మూర్, ఉప్పునూతల, కొల్లాపూర్, పెద్ద కొత్తపల్లి, పెంట్లవెల్లి, లింగాల మండల పరిధిలో కొన్ని గ్రామాల చొప్పున ఎకో-సెన్సిటివ్ ప్రాంతంలో వస్తాయన్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం, చేపల పంట వేసుకోవచ్చన్నారు. ఎట్టి పరిస్థితిలో బ్లాస్టింగ్ చేయడానికి వీలు లేదన్నారు. రోడ్ల విస్తరణ, విద్యుత్ లైన్, పారిశ్రామిక కార్యక్రమాలు చేపట్టడానికి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రంగాపూర్ పరిధిలో 2, కొల్లాపూర్ పరిధిలో ఒకటి చొప్పున ఖనిజ కంపెనీలు ఉన్న విషయాన్ని మైన్స్ అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ కమిటీ ఆమోదం తప్పనిసరి అని, ఆమోదం లేని పక్షంలో కమిటీ ద్వారా ఆమోదం తీసుకోవాలని లేని పక్షంలో నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని మైన్స్ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దిపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామ రావు, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, డీపీఓ కృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ అధికారి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో పది పరీక్షలకు సన్నద్ధం కావాలి : డీఈఓ



నవతెలంగాణ-కందనూలు

వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులు ఒక లక్ష్యంతో పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని డీఈఓ గోవిందరాజులు అన్నారు. పట్టణంలోని సుఖ జీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో షెడ్యూల్ కులాల, వెనకబడిన తరగతులు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో వసతి గృహాల్లో పదో తరగతి చదివే వెయ్యి మంది విద్యార్థిని, విద్యార్థులకు పదో తరగతి వార్షిక పరీక్షలపై శనివారం అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ ప్రేరణ కార్యక్రమానికి డీఈఓ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుందని, మిగిలిన 45రోజుల సమయాన్ని వృధా చేయకుండా ప్రతీ రోజు ప్రణాళికలు వేసుకుని సబ్జెక్టుల వారీగా చదువుకోవాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, ప్రతీ సబ్జెక్టుపై దృష్టి సారించాలన్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఎలాంటి జంకూ లేకుండా పరీక్షలు రాసేలా సన్నద్ధం చేసేందుకు 'లక్ష్య' కార్యక్రమానికి జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈసారి పదో తరగతి పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో నాగర్‌కర్నూల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. వసతి గృహాల విద్యార్థులు ఈ పరీక్షల్లో 10/10 మార్కులు అత్యధిక విద్యార్థులు సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులు పరీక్షల్లో భయాన్ని వీడేలా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ పి.లక్ష్మణ్ విద్యార్థులకు పదో తరగతి పరీక్షలపై సూచనలు సలహాలను అందజేశారు. ప్రతి విద్యార్థికి అవకాశాలు ఉంటాయని పేద కుటుంబాల నుంచి వచ్చిన చాలామంది విద్యార్థులు ఉన్నత స్థానంలో రాణించారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ నరసింగ్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామ్‌లాల్, జిల్లా వెనుక బడిన తరగతుల వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జీ, నిష్ణాతులైన సబ్జెక్టు ఉపాధ్యాయులు గణిత ఉపాధ్యాయుడు ఆనంద్ ప్రసాద్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు జహీరుద్దీన్, ఇంగ్లీషు ఉపాధ్యాయుడు చంద్రమోహన్ రెడ్డి, హిందీ ఉపాధ్యాయుడు మల్లయ్య ఎస్సీ, బీసీ వసతి గృహాల వార్డెన్లు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-ఊరుకొండ

జడ్చర్ల పట్టణంలో శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మగొని వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

వడ్డెర వృత్తిదారుల క్యాలెండర్ ఆవిష్కరణ



కందనూలు : వడ్డెర వృత్తిదారుల రాష్ట్ర క్యాలెండర్‌ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాన కార్యదర్శి ఇరుగదిలో కురుమయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పసుపుల శీను, ఇరగదిండ్ల మల్లేష్, బండల వెంకటస్వామి, ఓర్సు బంగారయ్య, ఓర్సు వెంకటస్వామి, ముదంగుల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాలెం విద్యాసంస్థల వజ్రోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బిజినేపల్లి

శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాల, తెలుగు ప్రాచ్య (ఓరియంటల్) కళాశాల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవాలు (60 ఏళ్ళ) సందర్భంగా మొదటి రోజు శనివారం మండల పరిధిలోని పాలెం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆడిటోరియం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ విష్ణు సహస్ర పారాయణం సామూహికంగా అధ్యాపకులు కట్టా రవికుమార్ విద్యార్థులతో సామూహిక పఠనం నిర్వహించారు. పాలెం విద్యాసంస్థల విద్యార్థులు అధ్యాపకులచే సుబ్బయ్య విగ్రహానికి పూలఅలంకరణ చేశారు. అవధాని మద్దూరి రామమూర్తి అష్టావధానం నిర్వహించారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ రంగాచార్యులు వహించారు. అష్టావధానం పూర్వ విద్యార్థు లను, కవులను పలువురిని ఆకర్షించింది. పూర్వ విద్యార్థులచే కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మన తెలుగు సంస్కృతి పూర్వ విద్యార్థులలో ఉట్టి పడిం దన్నారు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేక కార్యక్రమాలు కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో వజ్రోత్స వాల కమిటీ అధ్యక్షులు బి.బుడ్డయ్య కార్యదర్శులు కే.మోహన్ బాబు, డాక్టర్ మల్లికార్జున్, గాడి సురేందర్, గోపాల స్వామి, కట్టా రవికుమార్, విద్యార్థులు కవులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

జెట్టి ధర్మరాజుకు ఎంపీ టికెట్ ఇవ్వాలి : ఎంఆర్పీఎస్

పెద్దకొత్తపల్లి : 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎంపీగా జెట్టి ధర్మరాజుకు ఎంపీ టికెట్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సాల్వాది వెంకటస్వామి కోరారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెట్టి ధర్మరాజు పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేసి ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అని అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాల వారికి చెందిన వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించిన వ్యక్తి జెట్టి ధర్మరాజు అని, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించారని, మొన్న జరిగిన కాంగ్రెస్ గెలుపుకు తనకున్న పరిచయాల వారితో కలిసి కాంగ్రెస్ గెలిచేందుకు కృషి చేశారన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పార్టీ కోసం కృషి చేశారని, రిటైర్మెంట్ అయినా తర్వాత కూడా సామాజిక సేవ చేశారని, దీనిని గుర్తించి నిరంతరం ప్రజల కోసం పాటుపడే చిట్టి ధర్మరాజుకు ఎంపీ టికెట్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోల్యాపల్లి వెంకటయ్య, పలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసేవను వరమావదిగా భావించా : వెంకోజీ



నవతెలంగాణ-ఊరుకొండ

వెనుకబడిన బలుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు అందించడంలో ప్రజాసేవే పరమావధిగా భావి చిన ఊరుకొండ మండల హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దండోద్యర్ వెంకోజి గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. కరోనా సమయంలో ఎంతోమందికి నిత్యవసర సరుకులు, బియ్యం, ఇమ్యూనిటీనిచే పోషక ఆహారం అందించారు. పూట గడవడమే కష్టంగా ఉన్న ఎంతో మంది నిరుపేదలకు దుస్తులు, దుప్పట్లు, నిత్యవసర సరుకులు, ఆపదలో ఉన్న వారికి తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. సమాజానికి తన వంతు సేవ అందించాలని దృఢ సంకల్పంతో ఎందరో అభాగ్యులకు సహాయ సహకారాలు అందించారు. తాను జీవించేంతకాలం ఆపదలో ఉన్న వారిని తన వంతుగా ఆదుకుంటానని హెడ్ కానిస్టేబుల్ వెంకోజి తెలిపారు. వెంకోజి సేవలను గుర్తించిన రాష్ట్ర పోలీస్ శాఖ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ గారిచే తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పథకం అందుకున్నారు. కార్యక్రమంలో ఎస్పి వైభవ్ గైక్వాడ్, పోలీస్ సిబ్బంది, ఉన్నారు.

పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు రెండు అవార్డు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకల సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రకటించే ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు, ఉత్తమ అవార్డుకు పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కోర్టు కానిస్టేబుల్ రాములు, హోంగార్డు సంపత్ కుమారులు ఎంపిక అయ్యారు. ఈ ప్రశంస పత్రాలను అవార్డులను కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ వీరికి అందజేశారు. ఈ సంవత్సరం కోర్టు కానిస్టేబుల్ రాములు హోంగార్డు సంపత్‌కుమార్ అందుకోవడం పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు గర్వకారణమని మండల ప్రజలు, పోలీస్ సిబ్బంది వీరిని అభినందించారు.



'బుక్ కీపర్ల సమస్యలను పరిష్కరించాలి'



కందనూలు : జిల్లా వీఓఏల సంఘం జిల్లా విస్తృత సమావేశం శనివారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు సుమలత అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సమస్యలపై డీఆర్డీఏ పీడీ నర్సింగ్‌రావుకు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ కొత్తగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని మా వీఓఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాల ని, పని భారాన్ని తగ్గించాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో అనేక చోట్ల రాజ కీయ వేధింపులు ఎక్కువయ్యాయని తక్షణమే ఇలాంటి వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల కోసం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం గా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పర్వతాలు, జిల్లా నాయకులు సుమతి, అంజయ్య, దేవయ్య, మల్లేష్, వెంకటస్వామి, జంగమ్మ, జంగయ్య, రాము, శశిరేఖ, హేమలత, పాల్గొన్నారు.

స్వాములకు మధ్యాహ్న అన్న ప్రసాద పంపిణీ

కందనూలు : జిల్లా కేంద్రంలోని ఆకారపు వంశీయుల సహకారంతో గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్వీకరించిన శివదీక్ష మండల, అర్ధ మండల శివ దీక్షాస్వాములకు నేటి నుండి మహాశివరాత్రి వరకు నాగర్ కర్నూల్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా గల ఆకారపు వారి శివాలయంలో ప్రతిరోజు మధ్యాహ్నం అన్నప్రసాద పంపిణీ చేయనున్నట్లు ఆకారపు అన్నప్రసాద కమిటీ సభ్యులు ఆకారపు శంకరయ్య, విష్ణు మెడికల్ శ్రీనాథ్‌లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న శివదీక్ష స్వాముల, ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 నుండి 2:30 వరకు శివదీక్ష స్వాములకు ప్రత్యేకంగా మడితో చేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు. భక్తులకు అలంకారం నిమిత్తం గంధం విభూతి కుంకుమ మరియు నీటి వసతి అందుబాటులో ఉందని అన్నారు. శివ స్వాములు మరిన్ని వివరాలకు 9849426295 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.



ఊట్కూర్‌లో జీపీడీపీ గ్రామసభ

నవతెలంగాణ-ఊట్కూర్

గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులు 2024-25 సంవత్సరాలకు ప్రణాళిక చర్చించి తయారు చేసినట్లు స్థానిక సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి ఈజీఎస్ ఇన్చార్జి ఏపీఓ శ్రీనివాస్, పంచాయత్ కార్యదర్శి సుమరెడ్డి గ్రామ సభ నిర్వహించి ప్రజల సమక్షంలో రూపకల్పనపై చర్చించారు. శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని గ్రామపంచాయతీ భవనం ఆవరణలో జీపీడీపీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలో ఇంకుడు గుంతలు, వీధిలైట్లు, సీసీ రోడ్లు, డ్రైనేజ్, గ్రామ అభివృద్ధికి అవసరమైన తదితర వాటిపై ప్రణాళికపై గ్రామసభలో చర్చించారు. గ్రామ సభలో ప్రజలు చెప్పిన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇబాదుల్ రహిమాన్ వార్డ్ మెంబర్‌లు ఇస్మాయిల్ సమీ, వార్డు మెంబర్లు, వైద్యశాఖ సిబ్బంది విజయకుమార్, మని మాల, అంగన్వాడీ టీచర్స్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

తిప్రస్‌పల్లి గ్రామంలో..

మండల పరిధిలోని తిప్రస్‌పల్లి గ్రామంలో జీపీడీపీపై గ్రామసభ నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి అభివృద్ధి ప్రణాళికపై చర్చించి తయారు చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుమంగళతో పాటు ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

శిథిల వ్యవస్థలో గ్రంథాలయం

- పట్టించుకోని అధికారులు



నవ తెలంగాణ- ధన్వాడ

మండల కేంద్రంలో ప్రభుత్వ శాఖ గ్రంథాలయం శిథిల వ్యవస్థలో చేరుకున్నదని ధన్వాడ ప్రజలు వాపోతున్నారు. ముందు చూస్తే ఒకలాగా... వెనక చూస్తే శిథిలా వ్యవస్థలో చేరుకున్నదని ధన్వాడ ప్రజలు వాపోతున్నారు. జిల్లా గ్రంథాలయ శాఖ అధికారులు పరిశీలించి గ్రంథాలయాన్ని మరోచోటకు మార్చాలని ధన్వాడ మండల ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల,ఆశ వర్కర్‌కు సన్మానం



ఊట్కూర్ : మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కృష్ణయ్యకు ఉత్తమ ఉపాధ్యాయునిగా అలాగే గ్రామంలో ఆశ వర్కర్‌గా పనిచేస్తున్న రాధాకు ప్రశంస పత్రం కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న ఇద్దరికీ స్థానిక సర్పంచ్ మాణిక్యమ్మ ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, కాంగ్రెస్ నాయకులు కథలప్ప పాల్గొన్నారు.

మండల స్థాయి చెకుముకి పోటీల విజేతలు

- మాచర్ల, ఆరగిద్ద జడ్పీహెచ్ఎస్ పాఠశాలు

గట్టు : రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి పోటీలు గట్టు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని అన్ని పాఠశాలు పాల్గొన్నాయి. తెలుగు మీడియం ఆరగిద్ద జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, ఇంగ్లీష్ మీడియం నందు మాచర్ల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు గెలుపొందారు. వీరు ఫిబ్రవరి 3న జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శివ శంకర్, జిన్ను నర్సింహులుగౌడ్, పరుశరామ్, రాజు, సాగర్, హాజీ పాషా, నర్సింహులు, శ్రీరాములు, చంద్రబాబు నాయుడు, అశోక్, వెంకట్రాములు, పావని, తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

- ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా



ఉండవల్లి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి ప్రజా సంక్షేమ దృష్టిలో పెట్టుకొని విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి చేస్తుందని మంత్రి దామోదర్ రాజ్యం అన్నారు. శనివారం అల్లంపూర్ చౌరస్తాలో వంద పడకల ఆస్పత్రి భవనాన్ని సందర్శించి, అక్కడ సౌకర్యాలు వసతులపై ఆరాతీశారు. భవన నిర్మాణం పూర్తయిన సేవలందించడంలో సిబ్బంది లేక పోవడం వలన నిరుపయోగంగా మారిందని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సూచించారు. అల్లంపూర్ నియోజకవర్గంలో పెద్ద ఆస్పత్రి భవన మని రూ.23కోట్లు నిధులు నిర్మాణంతో జరిగాయని వారు తెలిపారు. అనంతరం సమస్యల పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటారని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, స్థానిక జెడ్పి చైర్ పర్సన్ సరిత, ఎమ్మెల్యే విజయుడు, కలెక్టర్ సంతోష్, జాయింట్ కలెక్టర్ అపూర్వ చౌహాన్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా, మండల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

తెలంగాణ విద్యార్థులకు కన్నడ ప్రభుత్వం సత్కారం

నవతెలంగాణ-క్రిష్ణా

తెలంగాణ విద్యార్థులను కర్ణాటక ప్రభుత్వం సత్కరించింది. శనివారం హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ భవనంలో నారాయణ పేట జిల్లా కృష్ణ మండలానికి చెందిన జడ్పీహెచ్ఎస్ పాఠశాల కృష్ణ, కన్నడ మాధ్యమ పాఠశాలలో 2022-23లో 10వ తరగతిలో అత్యధి కంగా మార్కులు పొందిన విద్యార్థులు భరత్, శృతి, కావేరి, నందిని, కన్నడ అభివృద్ధి ప్రాధికార తరపున ప్రశంస పత్రాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.నాగరాజ్, రేణుక, రంగారావు, నాగరాజ్, కన్నడ అభిమానులు విద్యార్థులను అభినందించారు.

హెచ్ఎం వై.జనార్ధన్ రెడ్డికి సన్మానం

నారాయణపేట టౌన్ : చక్కగా పనిచేసిన ఉపాధ్యాయ బృందంను గణతంత్ర దినోత్సవం రోజున ప్రోత్సహం కొరకు కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో హెడ్మాస్టర్ యాదగిరి జనార్ధన్ రెడ్డిని జిల్లా విద్యాశాఖ ఉత్తమ ఉపాధ్యాయులను ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసి సన్మానం చేశారు. ఎంపీపీఎస్ లక్ష్మీపూర్, విద్యాశాఖ అధికారి అబ్దుల్‌గని, మండల వనరుల కేంద్రంలో శనివారం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, గౌ.అధ్యక్షులు ఎం.లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు ఎం.రఘువీర్, జహీరుద్దీన్, నరేష్, డీఎస్ఓ భాను ప్రకాష్, సత్యనారాయణ, విజయ్ కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర దర్శించుకున్న మంత్రి

- మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ-అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శనివారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికి జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జోగులాంబ సాక్షిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఐదు గ్యారంటీలను అమలు చేస్తారన్నారు. కృష్ణా పుష్కరాల సందర్భంగా వంద కోట్లుతో ఆలయాలను అభివృద్ధి చేస్తానని చెప్పిన కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. వీరి వెంట కలెక్టర్ బిఎం.సంతోష్, జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే అబ్రహం, ఆలయ కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

తెలంగాణ పల్లెల్లో ఇక స్పెషల్ ఆఫీసర్ల పాలన

- గ్రామాల్లో పాలన ఎలా
- సర్పంచ్‌ల ప్లేస్‌లో ఎవరిని నియమిస్తారు..?



నవతెలంగాణ- గట్టు

సర్పంచ్‌లకు ఉన్న చెక్ పవర్‌ను ఎవరికి ఇస్తారు. గ్రామాల్లో పాలనను ఎవరు కొనసాగిస్తారు అనేక అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వం పంచాయతీ రాజ్ అధికారులపై ఉన్నది. అయితే వచ్చే నెల 1వ తేదీతో ఇప్పుడు ఉన్న సర్పంచ్‌ల పదవికాలం ముగుస్తుంది. మరి మరికొన్ని రోజులు సర్పంచ్‌ల పదవికాలాన్ని కొనసాగిస్తారా.? లేక ప్రత్యేక అధికారులను నియమిస్తారా.? అయితే ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహణ కష్టం అని భావిస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు ఎన్నికల నిర్వహణకు కనీసం 3నెలల సమయం కావాలంటున్నారు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు. కానీ అంత సమయం లేకపోవడంతో ఈ సర్పంచ్‌ల పదవి కాలాన్ని పొడిగిస్తారా లేక ప్రత్యేక అధికారి పాలన పెడతారా అనేది స్పష్టం చేయడం లేదు ప్రభుత్వం. గ్రామాల్లో ఉన్న సమస్యలు, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తాం అని చెప్పిన 6 గ్యారెంటీలు ఎలా.? అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు మరోవైపు గ్రామ సభలు పెడితే 6 గ్యారెంటీలతో పాటు, ఇతర హామీలపై ప్రభుత్వాన్ని, అధికారులను ఎక్కడ నిలదీస్తారో అని ఎన్నికలను వాయిదా వేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అంటున్నారు. గ్రామ సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో గ్రామ పంచాయితీ చెక్ పవర్ ఎవరికి ఇస్తారో అనేది ఇంకా స్పష్టం కావాల్సి ఉంది. అయితే ఎంపిడిఓతో పాటు గ్రామ కార్యదర్శికి ఇస్తారా..? లేక ఎమ్మార్వో, పంచాయతీ రాజ్ ఇంజనీర్‌లకు ప్రత్యేక బాధ్యతలు ఇస్తారా.. అదీకాక 4 గ్రామాలకు ఒక్క మండలస్థాయి అధికారిని ఇంచార్జిగా నియమించి వారికే చెక్ పవర్ ఇస్తారా.? అనే అంశం ఇంకా తేలాల్సి ఉంది. అయితే గతంలో 4,5 గ్రామాలకు ఒక్క మండలస్థాయి అధికారిని నియమించి గ్రామ కార్యదర్శికి చెక్ పవర్ ఇచ్చారు. ఈసారి కూడా గతం మాదిరిగానే చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎప్పుడు అధికారంలో ఉన్నా.. సమయానికి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదు. ఈసారి కూడా అదే తరహా వ్యవహరిస్తోంది అంటున్నారు సర్పంచ్‌లు. అసలే గ్రామాల్లో రైతులకు రైతు బంధు అమలు చేయలేదు. ఎన్నికల్లో గెలవగానే 2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన సీఎం ఇప్పటివరకు దానిపై సమీక్ష జరపలేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం కరెంట్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలను నిర్వహిస్తే గెలువం అనే భావనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే ప్రత్యేక అధికారి పాలన తేవాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. గ్యారెంటీలు అమలు చేసి కొన్ని పథకాలు లబ్ధిదారులకు అందించాక గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోతే లాభం చేకూరుతుందని భావిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ సర్పంచ్‌లు బీఆర్ఎస్‌కు చెందిన వారే ఉన్నారు. అంతేకాదు గ్రామాల్లో బీఆర్ఎస్‌కు బలమైన క్యాడర్ ఉంది. ఇలాంటి సమయంలో ఎన్నికలకు వెళ్తే బీఆర్ఎస్‌కు మేలు జరుగుతుందని అంటున్నారు. అందుకే ప్రత్యేక అధికారి పాలన పెట్టి గ్రామాల్లో కొన్నైనా హామీలు అమలు చేసి ఎన్నికల్లోకి వెళ్లాలని భావిస్తోందని సమాచారం. అందుకే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆచితూచి వ్యవహరిస్తోందని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : ఏపీఎంలు, సీసీలు నిర్దేశించిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సెర్ప్ వింగ్‌కు సంబంధించిన డిపిఎం, ఏపీఎం, సీసీలతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు ఏపీవోలు, సీసీలు తమ పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో చాలా అలసత్వం ప్రదర్శిస్తున్నారని, నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. వివో, ఎస్‌హెచ్‌జీల గ్రేడింగ్ ఎందుకు తక్కువగా ఉందని ప్రశ్నించారు. నెలకోసారి చేసే పని పట్ల చిత్తశుద్ధి లేకపోతే ఎలాగని సిసిలపై అసహనం వ్యక్తం చేశారు. సీసీలపై ఏపీఎంల అజమాయిషి ఉండటం లేదన్నారు. టార్గెట్లను 100 శాతం పూర్తి చేయకున్నా కనీసం 75 శాతమైనా చేయాలని సూచించారు. బ్యాంకు లింకేజీల విషయంలోనూ అందరి పనితీరు సంతృప్తిగా లేదన్నారు. మద్దూరు, కోస్గి సీసీలు వెంటనే టార్గెట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. మద్దూరు, కోస్గి, నర్వ ఊట్కూర్, నారాయణపేట, మక్తల్ ,మాగనూరు, కృష్ణ మండలాల టార్గెట్లను అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాల సీసీలు తమకు నిర్దేశించిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లా టార్గెట్ల పరంగా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. వచ్చే సమీక్షా సమావేశంలో మళ్ళీ ఇదే తరహా అసంపూర్తి టార్గెట్ల వివరాలు ఉండరాదని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, డిపిఎంలు ఏపీఎంలు, సిసిలు పాల్గొన్నారు.

విద్యార్థుల భయం పోగొట్టడానికి నో బ్యాక్ డే



ఊట్కూర్ : విద్యార్థులను మానసిక ఒత్తిడి నుండి దూరం చేస్తూ పాఠశాల అంటే భయం పోగొట్టడానికి ప్రభుత్వం నో బ్యాక్ డే తీసుకొని రావటం జరిగిందని పాంశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నిడుగుర్తి ఎంపీ యుపిఎస్ పాఠశాలలో నిర్వహించిన వినూత్న కార్యక్రమం "మీలో ఎవరు వంది స్వరుడు" కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా ఆలోచింప చేసేలా కొనసాగింది. నో బ్యాగ్ సందర్భంగా విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడంలో భాగంగా నిర్వహించిన మీలో ఎవరు వందిశ్వరుడు కార్యక్రమంకు విద్యార్థులను ఉమ్మడి పరీక్ష ద్వారా ఎక్కువ మార్కులు వచ్చిన 6మందిని హాట్ సీట్‌కి ఎంపిక చేశారు. ఇందులో హాట్ సీట్ పైన కూర్చున్న విద్యార్థులకు వివిధ సబ్జెక్ట్‌లకు సంబంధించిన 10 ప్రశ్నలను అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ పోటీలో 10కి 10 సరైన జవాబులు చెప్పిన శివకుమార్ అనే విద్యార్థి రూ.100 బహుమతిగా పొందాడు. దీనికి హెూస్ట్‌గా పద్మ టీచర్ వ్యవహరించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లా డుతూ విద్యార్థులను మానసిక ఒత్తిడి నుండి దూరం చేస్తూ పాఠశాల అంటే భయం పోగొట్టడానికి ప్రభుత్వం నో బ్యాగ్ డే తీసుకురావడం జరిగింది అందులో భాగంగా విద్యార్థులలో నూతన ఆలో చనలు పెంపొందించేలా వినూత్నంగా ఈ మీలో ఎవరు వందీస్వరుడు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు విద్యార్థులలో సృజనాత్మకత వెలికితీయడనికి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం పద్మ,సునీత,వెంకటప్ప,సుజాత,సలాం, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నేర సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ-నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సిఐలు, డీఎస్పీ మరియు ఎస్సై లతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత సిఐ, ఎస్ఐ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ల వారీగా %U.I% కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు,క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 %Cr.P.C%, తదితర కేసులను సమీక్ష చేశారు. మిస్సింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆధారాలు సేకరించి చార్జిషీట్ దాకలు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను %CCTNS% లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు సూచించారు. %POCSO% కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రతి కళాశాలలో లెక్చరర్స్, విద్యార్థులతో కలిపి యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి స్కూలు కళాశాలలో మహిళలు, అమ్మాయిల రక్షణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని అలాగే అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని పింగర్ ప్రింట్ పరికరం ద్వారా వేలి ముద్రలను తనిఖీ చేయాలి.రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై ఎన్ డి పి ఎస్ కేసులు నమోదు చేయాలన్నారు. వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను మరియు యువతను కాపాడుకోగలుగుతాము. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. జిల్లా నుండి పలువురు ఎస్సైలు బదిలీ అయినందున ఎస్సై ఉద్యోగ జీవితంలో బదిలీలు అనేవి సర్వసాధారణమని ఎక్కడ ఉన్న నితి నిజాయితీగా ఉండి పని చేయాలని తెలిపారు. బదిలీ అయిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యాక్రమం నందు డీఎస్పీ లు కె.సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సిఐ లు రవి బాబు, రామ్ లాల్, రాజేందర్,జనార్దన్, లు విజయ్ కుమార్,పర్వతాలు, విజయ్ భాస్కర్, హరి ప్రసాద్ రెడ్డి, జయ ప్రసాద్, గోకరి,మల్లేష్, కుర్మయ్య, రమేష్, శ్రీనివాసులు, శ్రీనివాస రావు, సురేష్, నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

న్యాయ అవగాహన సదస్సులు



నవతెలంగాణ-నారాయణపేట టౌన్

జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో నిడుగుర్తి, జాజాపురం గ్రామాలలో శనివారం న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిఫెన్స్ కౌన్సెల్స్ లక్ష్మీపతి గౌడ్, దత్తాత్రేయ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమని, మనం చట్టాన్ని గౌరవించినప్పుడే చట్టం మనకు మేలు చేస్తుందన్నారు. ఇది ధర్మంపై ఆధారపడి ఉన్నదని అందుకే ధర్మో రక్షతి రక్షితః అన్నారని తెలిపారు. భారత న్యాయ వ్యవస్థ, రాజ్యాంగం అందరికీ అందాలనే ఉద్దేశంతో డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ వచ్చిందని, ఈ వ్యవస్థ ద్వారా పేదలైన ప్రతి ఒక్కరు న్యాయం పొందవచ్చున్నారు. పట్టాదారు పాసు పుస్తకాల చట్టం, ఆర్ఓఆర్ చట్టం, రైతు చట్టాలు, కౌలుదారి చట్టం గురించి మాట్లాడారు. రైతులు ముఖ్యంగా తమ ఆదాయ వనరుల పెంపుదల కోసం కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం లాంటివి చేపట్టాలన్నారు. విత్తనాల చట్టం, రూల్స్ రైతుల కోసం ఉన్నాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు రైతుల సాగుబడి ఖర్చుల కోసం రైతు బంధు కిసాన్ సమ్మనియోజ న పథకాలు ఉన్నాయని కనీసం మద్దతులాంటి ఉన్నాయని వాటిని ఉపయోగించుకుని రైతులు అభివృద్ధి చెందాలన్నా రు. నకిలీ విత్తనాలు, మందులు, రసీదులు, సాగు చేసే విధా నం, రైతు బందు, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్, ఎరువుల చట్టం, భూమిసాగు విధానం, రైతు చట్టాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టం, పిల్లలకు చిన్న వయ స్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వ హణ ఆడది ఆభాల కాదు ఆదిశక్తి, స్త్రీ, పురుష ఆధిక్యత, వర కట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డేగే హోమ్ వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసక్యూటర్ సురేష్,డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్, దత్తాత్రేయ, శృతి, గణేష్ రెడ్డి, ప్రశాంతి, మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ శరత్ చంద్ర, పార లీగల్ వాలంటీర్స్, రైతులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ పోటీలకు గురుకులం విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-ధన్వాడ

ఈనెల 28నుండి 31 వరకు జోహార్ లాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యా విహార్. బోర్వాన్ .తస్లీకసర్వార్డ్. కర్గోనియా. జిల్లా మధ్యప్రదేశ్లో జరిగే 2వ జాతీయ స్థాయి బాలబాలికల ఫాస్ట్ 5 నెట్ బాల్ పోటీలకు స్థానిక కొండాపూర్ కులంలో తొమ్మిదో తరగతి చదువు తున్న మహేష్‌జిలు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ రాజారాం తెలిపారు గత నెలలో నాగార్జునసాగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి నారాయణపేట జిల్లా జట్టుకు బంగారు పతకం సాధించడంలో కీలక భూమిక ప్రదర్శిం చి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక య్యారు మీరు ఎంపిక పట్ల వైస్ ప్రిన్సిపల్ సురేష్ రావు నాగమణి హౌస్ మాస్టర్స్ పూజారి ఎల్లేష్ ఫిజికల్ డైరెక్టర్ కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

రోడు ఇలా .. నడిచేదేలా



గట్టు : మండలంలో రోజు రోజుకు అధ్వానంగా మారుతున్న రోడ్లు గట్టు మండలంలోని వివిధ గ్రామాల్లో నుంచి మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి ప్రతిరోజు రోడ్ల వల్ల నరకం చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజు బ్యాంకుల మీద తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ ప్రభుత్వ ఆస్పత్రికి తదితర సొంతం పనుల మీద విధిగా గ్రామాల నుంచి మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి పైగా ప్రజలు ప్రయా ణిస్తారు. కానీ రోజు రోజుకు రోడ్లు మాత్రం అధ్యయనంగా ఉన్నాయి అంతేకాకుండా మండల కేంద్రం నుంచి ప్రజలు ఎంతోమంది వెళ్తుంటారు. రోజురోజుకి రోడ్లు మాత్రం అధ్వానంగా మారుతున్నాయి. అంతేకాకుండా గ్రామాల నుంచి వివిధ పట్టణాల కొరకు సొంత పనుల కొరకు రాయ చూరు, గద్వాల్, ఐజ, కర్నూల్, మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. గత పది సంవత్సరాల నుంచి రోడ్లు ప్రతిరోజు అధ్వానంగా మారు తుంది. ఒకవేళ అత్యవసర సమయం వస్తే ఒక్కోసారి ప్రాణాల పోయే పరిస్థితి ఏర్పడుతుంది. 10 నిమిషాల్లో వెళ్లే దారి కూడా గంటల పడుతుందని మండల ప్రజలు అంటు న్నారు. కనీసం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వమైన గట్టు ప్రాం తంలోని రోడ్లు బాగు చేయాలని గట్టు మండల ప్రజలు కోరుతున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు గుంతలు గుంతలుగా మారాయి. దానికి తోడుగా భరతమాల్ రోడ్డు పనులు జరుగుతున్న వాటి వలన రోజుకు 100కు పోయిన టిప్పర్లు వాహనాలు తిరుగుతున్నాయి. వాటి వలన మరి రోడ్లు అధ్వానంగా మారుతున్నాయి. కనీసం అధికారులు ఒక్కసారి కూడా రోడ్లు పరిశీలించి రోడ్డు వేయాలని ఆలోచన కూడా లేకపోయింది మండలంలోని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గట్టు మండలంలోని 27గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటి నుండి మండల కేంద్రానికి రావాలంటే రోడ్లు బాగోలేక ప్రమాదాలు జరుగుతాయి. అదేవిధంగా సొంత పనుల కొరకు మండల కేంద్రంలో రావాలంటే ప్రతిరోజు గ్రామస్తులు ఇబ్బంది పడతారు. కనీసం కొత్త ప్రభుత్వమైనా రోడ్లు బాగు చేయాలని సీఐటీయూజిల్లా కార్యదర్శి బివి.నరసింహ కోరారు.

తమ్మినేని వీరభద్రంను పరమర్శ



నవతెలంగాణ-ఊట్కూర్

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో నారాయణపేట సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గోపాల్ పరమర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
ఆదివారం | జనవరి 28,2024 | www.navatelangana.com

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. అనురాధకు సన్మానం



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. అనురాధకు సావిత్రిబాయి పూలే అవార్డు రావడం అభినందనియమని కళాశాల అధ్యాపకులు శేషాద్రి, చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, సంతోషి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ సావిత్రిబాయి పూలే ఆవార్డు కావడంతో శనివారం కళాశాలలో అధ్యాపకులు శేషాద్ర, ఉపాధ్యా యులు సుధాకర్, సంతోషిలు పూలబోకేలు అందజేసి శాలువతో సన్మానించారు. ప్రిన్సిపాల్ అనురాధ ఇటువంటి ఆవార్డులను మరెన్నో అందుకోవాలని అన్నారు.

విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఎస్ఈ కరుణాకర్ బాబు



నవతెలంగాణ-తుర్కయంజాల్

విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్ఈ కరుణాకర్ బాబు అన్నారు. శనివారం డీఈ యాదగిరితో కలిసి తుర్కయంజాల్ పట్టణంలోని ఎస్సీ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూ చించారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు అభ్యర్థిం చడంతో వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కరెంటు బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ వినోద్‌రెడ్డి, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్లను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి

నవతెలంగాణ- మరికల్

మరికల్ మండలం కేంద్రంలో శాశ్వత ఆధార్ సెంటర్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు ఉన్న ప్రజలకు ఆధార్ సెంటర్లు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇందుకుగాను గత వారం రోజుల కిందట అఖిలపక్ష పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు సైతం ఇచ్చారు. అందుకుగాను ప్రభుత్వం స్పందించి మరికల్ పట్టణంలో తాత్కాలికంగా రెండు ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ సునీత తెలిపారు. మరికల్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు ఏమైనా ఉన్నచో, నూతన ఆధార్ కార్డులు చేసుకోవడానికి అవకాశం ఉన్నదని అన్నారు. మరికల్ పట్టణంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణంలో తాత్కాలిక ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇట్టి ఆధార్ సెంటర్లు 15 రోజులపాటు ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ సెంటర్ల సమయపాలన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. కాబట్టి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పిలుపునిచ్చారు.

కెమేరాలు లేని చోట ఏర్పాటు చేసుకోవాలి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల్ పట్టణము లోని వివిధ పార్టీల వారికి, వివిధ కార్యక్రమాలకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకునే వారికి తెలియజేయడం ఏమనగా గద్వాల్ పట్టణము లో ప్రధాన కుడళ్ళ లో, రోడ్ల మీద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించుకునేటప్పుడు అక్కడ పోలీస్ వారు శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలు ఉన్న వాటికి ఎలాంటి ఆటంకాలు, అడ్డు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని గద్వాల్ సి. ఐ శ్రీనివాస్ గారు కోరారు.

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-శంకర్‌పల్లి

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం (ఎస్‌టీయూ) శంకర్‌పల్లి మండల క్యాలెండర్‌ను శంకర్‌పల్లి ఆదర్శ పాఠశాల ఆవరణలో శనివారం ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2024 క్యాలెండర్‌ను చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఏనుగంటి మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సయ్యద్ అక్బర్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎండి. తాహెర్ అలీ, మండల అధ్యక్షులు జి.నాగేష్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మహిళ అధ్యక్షురాలు అయిన వనజరెడ్డి, జిల్లా కౌన్సిలర్ జయసింహారెడ్డి, సిహెచ్ యాదయ్య శ్రీనివాస్, మండల ఆర్థిక కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు గోపాల్, కార్యదర్శి ఎస్.కె రియాజుద్దీన్, మహిళా కార్యదర్శి సదాలక్ష్మి, కవిత, రాజేశ్వరి, జ్యోతి, నౌశీన్ సుల్తానా, కౌసర్, జ్యోతి, లలిత, సుకన్య, ఝాన్సీ, కృష్ణవేణి, బాల తెరిసా, పద్మ, సరిత, మనీలా, ప్రణీత, సుగుణ, అనిత, సంతోష, కవిత, ప్రశాంత్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్, ఖాజా, దాసు, సత్తయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్‌కు స్వాగతం



నవతెలంగాణ-శంషాబాద్

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ శనివారం శంషాబాద్‌కు వచ్చారు. విద్యార్థి సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ వెంకట్ శంషాబాద్‌లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహబూబ్‌నగర్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్. రితీష్, జి. ఆనంద్, ఆర్. వర్ధన్, విష్ణువర్ధన్‌రెడ్డి, డి.ప్రణయ్, సాయి, మహేష్, విశేష్, ఉదయ్, బాబ్లీ, మణికంఠ, పవన్, నవీన్, సురేశ్, ఇమ్రాన్, రాజు, అనీల్, తదితరులు పాల్గొన్నారు.

16న సమ్మెను విజయవంతం చేయండి

- సీఐటీయూ కన్వీనర్ తులసిగారి నరసింహ

నవతెలంగాణ-ఆదిభట్ల

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చే నెల 16న చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ ఆదిభట్ల మున్సిపల్ కన్వీనర్ తులసిగారి న రసింహ కోరారు. శనివారం మున్సిపల్ పరిధిలోని బొంగళూర్‌గేట్ సమీపంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పలు రంగాల ఆధ్వర్యంలో సమ్మె చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సమ్మెలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ అధక్షులు జి.వెంకటేష్, కార్యదర్శి పి.బలరామ్, క్యాషిర్ బి.కృష్ణ, జి. కృష్ణారెడ్డి, సబ్యులు లక్ష్మణ్, అంజిరెడ్డి, పాషా, రామ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిభట్ల సీఐగా రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల సీఐగా రాఘవేందర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన పి.రఘువీర్‌రెడ్డి బదిలీపై కూషాయి గూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కి వెళ్లారు. అతని స్థా నంలో రాఘవేం దర్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

నవతెలంగాణ-మియాపూర్

ట్రాఫిక్ రూల్స్‌పై మియాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగా హనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులంతా తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలియజేశారు. రోడ్డు దాటుతున్నప్పుడు విద్యార్థులు చాలా జాగ్రత్తగా.. తమ తోటి విద్యార్థులను తీసుకెళ్లాలని సూచించారు. జీబ్రా క్రాసింగ్‌ల వద్ద మాత్రమే రోడ్డు క్రాస్ చేయాలని, లేని సమయంలో తప్పనిసరిగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16 సమ్మెను జయప్రదం చేయండి

- తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రత్నకరం కోటంరాజు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈరోజు టిఎన్జీవో హాలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి రత్నకరం కోటంరాజు మాట్లాడుతూ ఎన్నో పోరాట ఫలితంగా సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసేందుకు కంకణం కట్టుకుందని బోర్డులో ఉన్నటువంటి సుమారు లక్ష కోట్ల రూపాయలను తన అధికారంలో ఉన్నటువంటి ఐదు రాష్ట్రాలకు తన అన్యాయులకు పంచి పెడుతుందన్నారు. ఇది చాలా దుర్మార్గమని ఇది కేవలం నిర్మాణరంగా కార్మికులకు సంబంధించిన వెల్ఫేర్ డబ్బులు వారికే ఖర్చు పెట్టాలన్నారు. దీనితోపాటు కార్మికులు పోరాట ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చిందన్నారు. 1979 వలస కార్మికుల చట్టాన్ని తుంగలో తొక్కిందని వాటితో పాటు నిర్మాణ కార్మికుల ఉపాధికి గండి కొట్టే విధంగా పనిచేస్తున్నాయచన్నారు.

ముడి సరుకు ధరలు విపరీతంగా పెంచి కార్మికులకు ఉపాధి లేకుండా చేసిందని వీటితోపాటు నిత్యవసర సరుకుల పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచి కార్మికుల పైన భారం అవుతుందన్నారు. కార్మికులకు సామాజిక భద్రత లేకుండా చేసిందని అలాగే పెన్షన్ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఇల్లు లేని ప్రతి కార్మికుడికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు చదువులకై ప్రభుత్వమే భరించాలన్నారు. వీటి సమస్యలు పరిష్కారం కొరకు ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు సీతారాములు బుచ్చన్న సామేలు కిష్టప్ప ఆంజనేయులు రాజు ఆనందు నర్సింలు ఉన్నారు.



ప్రపంచానికి వెలుగు తీసుకువచ్చిన మేధావి థామస్ అల్వా ఎడిసన్

నవతెలంగాణ-కందుకూరు

ప్రపంచ మేధావి థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి వెలుగు తీసుకువచ్చారని టీపీఈటిపీఎఫ్ సంఘం నాయకులు కొండపల్లి జగన్ అన్నారు. ప్రపంచ మేధావి థామస్ అల్వా ఎడిసన్ జయంతి సందర్భంగా కందుకూరు మండల కేంద్రంలో కందుకూర్, మహేశ్వరం మండలాల ఎలక్ట్రీషియన్ సంఘం నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఎలక్ట్రిషన్ యూనియన్ సభ్యత్వం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ.10 లక్షల ఇన్స్యూరెన్స్ కోసం లేబర్ కార్డును నమోదు చేసుకోవాలని కోరారు. లేబర్ ఇన్స్యూరెన్స్ ద్వారా ఎలక్ట్రిషన్ కార్మికులకు ఆపద సమయంలో ఎలక్ట్రిషన్ కార్మికుని కుటుంబానికి ఆసరాగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షులు గాదె సత్తయ్య ప్రధాన కార్యదర్శి జాజుల రవి, కందుకూరు మండల కోశాధికారి గాదె కుమార్, కందుకూరు మండల కమిటీ సలహాదారులు గాదే చెన్నయ్య, తుక్కుగూడ ఇన్‌చార్జి యాదిరెడ్డి, కమిటీ సభ్యులు సంజయ్, రాథోడ్, ప్రవీణ్, సాయికిరణ్, వినోద్ శ్రీకాంత్, రాజు, రామస్వామి, గాదే శ్రీధర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల జోలికి విద్యార్థులు వెళ్లొద్దు

- ఏసీపీ రామ్ చందర్ రావు
- గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన
- సైబర్ నేరాలు, డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన



నవతెలంగాణ-శంషాబాద్

ఉన్నత లక్ష్యంతో జీవితాన్ని దిద్దుకోవాల్సిన యువత డ్రగ్స్‌కు బానిసై సైబర్ నేరాల ఉచ్చులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆర్‌జీఐ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ ఏసీపీ రామ్‌చందర్‌రావు అన్నారు. శనివారం శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మాదకద్రవ్యాల వినియోగం అమ్మకాలు సైబర్ నేరాల దుష్ప్రభావం గురించి విద్యార్థులకు, లెక్చరర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదకద్రవ్యాలు తీసుకుంటే తను నష్టపోవడంతో పాటు కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అవుతాయన్నారు. సమాజంలో మద్యం మహమ్మారితోపాటు అంతకంటే భయంకరమైన మాదక ద్రవ్యాలు మార్కెట్లో చలామణి అవుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ అమ్మకందారులు రహస్య మార్గాల ద్వారా విద్యార్థులు, యువతను టార్గెట్ చేసి వివిధ రూపాల్లో అమ్ముతున్నారని అన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన విద్యార్థులు యువత చదువు మధ్యలో వదిలేసి పరధ్యానంలో బతుకుతూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని తెలిపారు. డ్రగ్స్ తీసుకోవడం ఒక వ్యసనంగా మారితే అది తనతో పాటు సమాజానికి కూడా చేటు చేస్తుందన్నారు. విద్యార్థులు సిగరెట్ తాగడం, గాంజా లాంటి మత్తు పదార్థాలను తాగించడం మానాలని అన్నారు. తన తోటి వారు ఇలాంటి వ్యసనాలకు పాల్పడితే పోలీసులకు లేదా సంబంధిత అధ్యాపకులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్ విక్రయిస్తున్న విషయాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ అమ్మకాలు కొనుగోలు విషయంలో సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఆరోగ్యకరమైన శారీరక మానసిక దృడత్వాన్ని పెంచే ఆటపాటల్లో విద్యార్థులు పాల్గొనాల న్నారు. కొత్త వ్యక్తులు వచ్చి మాయమాటలతో మభ్యపెట్టి డ్రగ్స్ అమ్మే అవకాశం ఉంటుందని అలాంటి వారిని ఒక కంట కని పెట్టాలని సూచించారు. ఎవరైనా మద్యం డ్రగ్స్ అమ్ముతూ లేదా తాగుతూ, సైబర్ నేరాలకు పాల్పడుతూ పట్టు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాలరాజు, ప్రిన్సిపాల్ ఆర్.మాధవరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రగతి తరతరాలకు గుర్తుంటుంది

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- మహేశ్వరం మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-మహేశ్వరం

గత ప్రభుత్వ హయంలో పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి తరతరాలకు గుర్తుంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సమితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశామని అన్నారు. పల్లె ప్రగతి ద్వారా సకల సౌకర్యాలు కల్పించారని తెలిపారు. స్వచ్ఛ గ్రామాలుగా మారాయన్నారు. నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, ట్రాలీలు, ట్యాంకర్‌లు, క్లస్టర్‌కు ఒక రైతు వేదిక, రైతు కల్లాలు ప్రస్తుత సర్పంచ్‌ల హయాంలో ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. చేసిన పనులకు సంబంధించిన బిల్లులు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుత సర్పంచ్‌లనే పర్సన్ ఇన్‌చార్జిలుగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ సునీత అంధ్యానాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మార్కెట్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ పాండు, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచ్లు, అధికారులు పాల్గొన్నారు.



కొడంగల్ అభివృద్ధికి కృషి చేయాలి



- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జికి ఎస్టీయూ టీఎస్ నాయకుల వినతి

నవతెలంగాణ- కొడంగల్

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి, కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిలకు ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి షఫీ, నాయకులు పవన్ మెమోరండం అందించారు. కొడంగల్‌లోని కాడా కార్యాలయంలో శనివారం మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ప్రకటించాలన్నారు, యువతకు, వృద్ధులకు శారీరక వ్యాయామం పార్కును ఏర్పాటు చేయాలన్నారు. కొడంగల్ కాలనీలలో ఇండ్లపై వెళ్లే హై టెన్షన్ విద్యు వైర్లను తొలగించాలన్నారు. కొడంగల్ బస్టాండ్‌ను ఆధునికరిస్తూ ఇరువైపులా షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తూ వ్యాపారులను ప్రోత్సహించాలన్నారు. కొడంగల్‌లో సరైన వసతులు లేక ఇతర ప్రాంతాలకు తరలిన విద్యా గురుకులాలను తిరిగి కొడంగల్ లో ఏర్పాటు చేస్తూ అన్ని వసతులను కల్పించాలన్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌ను 100 పడకలకు పెంచుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీను ఏర్పాటు చేస్తూ ఆధునిక సకల సదుపాయాలతో విస్తరించాలన్నారు. ప్రభుత్వ ఐటీఐ కాలేజీను స్కిల్ డెవలప్మెంట్ సంస్థలను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకంతో ఈ ప్రాంత బీడు భూములను సస్యశ్యామలం చేస్తూ వ్యవసాయదారులకు వ్యవసాయం పండుగలా చేయూతనివ్వాలన్నారు. కొడంగల్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా రుద్రారం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలన్నారు. కొడంగల్‌ను అన్నిట్లో అభివృద్ధి చయాలని కోరారు.



16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.మధు సూదన్ రెడ్డి
- దేశంలో ప్రధాని మోడీ వైఫల్యాలను ఎండగడతాం



నవతెలంగాణ-యాచారం

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వచ్చే నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం యాచారం మండల కేంద్రంలో ప్రధాని మోడీ వైఫల్యాలను నిరసిస్తూ ప్రజాసంఘాల నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అవలంభిస్తున్న కార్పొరేటు, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనలకు పూనుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. ప్రజా సంఘాలైన జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ బంద్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.బ్రహ్మయ్య, రైతు సంఘం జిల్లా నాయకుడు కే.తావునాయక్, సీఐటీయూ మండల కన్వీనర్ చందునాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఎం.శ్రీమన్నారాయణ, ధర్మన్నగూడ సర్పంచ్ ఎం.బాషయ్య జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి ఏ మల్లేష్, ఐద్వా మండల కార్యదర్శి ఎం.అరుణ, ఇందిరమ్మ, ఆర్.ఆంజనేయులు, ఎం.జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ తివారికి ఎయిర్‌పోర్టులో స్వాగతం



నవతెలంగాణ-శంషాబాద్

బీజేపీ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతల స్వీకరానికి విచ్చేసిన చంద్రశేఖర్ తివారికి ఎయిర్‌పోర్ట్‌లో శనివారం ఘన స్వాగతం లభించింది. బీజేపీ జిల్లా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహరెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్‌కుమార్‌గౌడ్, పాపయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, చింతల నందకిషోర్, రాఘవరెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల పట్టణ కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఏఈ మొహమ్మద్ జానీ మొహియోద్దీన్ శనివారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఫీడర్ మరమ్మతులతో పాటు చెట్ల కొమ్మలను తొలగించేందుకు చేవెళ్ల, ఇబ్రహింపల్లి, దామరిగిద్ద, న్యాలట, రామన్నగూడ, సింగప్పగూడ గ్రామాలల్లో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయనున్నట్టు తెలిపారు. 3 గంటల తర్వాత యధావిధిగా విద్యుత్ కొనసాగుతుందని ఏఈ తెలిపారు.

అందరి సహకారంతో అభివృద్ధిని కొనసాగిద్దాం

- ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి
- ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకుంటాం
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కొత్తపేట గ్రామపంచాయతీ ప్రారంభోత్సవ అనంతరం మీడియాతో నేతలు



నవతెలంగాణ-కేశంపేట

అందరి సహకారంతో మండల అభివృద్ధిని కొనసాగిద్దామని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం కేశంపేట మండలం కొత్తపేట గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీతోపాటు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్‌రెడ్డిలు హాజరయ్యారు. ముందుగా గ్రామపం చాయతీ భవనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆర్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. తాగు, సాగు నీరు, కరెంటు అందించామన్నారు. ప్రభు త్వాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి ప్రజలు మాత్రం ఒక్కటిగా ఉండాలన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అప్రజాస్వామికంగా కాకుండా ప్రజాస్వామ్య బద్దంగా పాలన కొనసాగిస్తామన్నా రు. తను సర్పంచుల పక్షపాతినన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలి కానీ తరువాత ప్రజా ప్రతినిధులు ప్రజల అభివృద్ధికి కృషి చేయాల న్నారు. గత ప్రభుత్వం సర్పంచులకు సరైన నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వహించిందని, దాని కారణంగా సర్పంచులు సొంత నిధులతో పనులు చేయించి నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. చాలీచాలని నిధులతో ఇబ్బందులు పడుతున్న సర్పంచులను పార్టీలకు అతీతంగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మల్లేష్‌యాదవ్, సురేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్‌యాదవ్, మండల కో-ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ వీరేశం, నాయకులు శ్రీధర్‌రెడ్డి, గిరియాదవ్, కరుణాకర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, వెంకట్‌రెడ్డి, కోటీశ్వర్, వెంకటేష్, అనసూయమ్మ, ప్రకాష్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, పర్వతాలు, రాములు, దశరథం, శేఖర్, చెన్నయ్య, రవి, సుధాకర్, అంజిరెడ్డి, లక్ష్మయ్య, రామకృష్ణ, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

